**అడల్ట్స్ ఓన్లీ కథ**


# నా జన్మ ధన్యమైంది

కోలపల్లి ఈశ్వర్

ఆ గదిలోకి అడుగుపెట్టాక యధాలాపంగా అటు చూసిన రేవతి బిడియం వదిలిపోగా కొద్ది క్షణాలపాటు అలాగే చూస్తుండిపోయింది.

ఎదురుగా పందిరి మంచం ఉంది. ఆ మంచానికి చుట్టూ మల్లెల మాలలే పరదాలుగా వేలాడుతున్నాయ్. గాలికి తొలగిన పరదాల పందిరి మంచం మీద పరుపుని గుబాళింపచేస్తున్న గులాబీలని చూపిస్తున్నాయ్.

ఆ గులాబీలని రెండు పెదవుల ఆకృతిలో మలిచిన తీరు మరింత మనోహరంగా వుంది.



పందిరిమంచం పక్కనే ఉన్న టీపాయ్ మీద ఒక ప్లేట్‌లో స్వీట్స్, మరో ప్లేట్‌లో పండ్లూ ఉన్నాయ్! అగరొత్తుల నుండి వచ్చే పొగ గదంతా వ్యాపించి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టిస్తోంది. అంతకు ముందే ఆ గదిలో సాంబ్రాణి ధూపం వేసినట్లున్నారు - నన్ను ఆఘ్రాణించు అంటూ ఆ వాసన కూడా రేవతి ముక్కుపుటాలని తాకి 'హమ్మయ్య' అని అనుకుంటోంది.

ఆమె ఆ మైమరపులో తనువు మరచి చుట్టూ కలయ చూస్తూ... ఒక వార్గా అతడు కనిపించాడు.

అంతే.. ఆమె మనసులోని ఆనందం ఒక్కసారిగా ఎగిరిపోయి - ఆ స్థానంలో భయం చోటుచేసుకుంది. ఎంత అదుపు చేసుకుందామని ప్రయత్నించినా సాధ్యం కానట్టు శరీరం సన్నగా వణకసాగింది.

రేవతి భయాన్ని 'బిడియం'గా 'సిగ్గు'గా భావించినట్టు, చిన్నగా నవ్వుతూ అతడు ఆమెకు దగ్గరగా అడుగులేశాడు. ఆప్యాయంగా భుజాలమీద చేతులు వేసి మార్దవంగా ''రేవతీ!'' అన్నాడు.

ఆమె కళ్లెత్తి అతడి ముఖంలోకి తత్తరపాటుగా చూసింది.

అతడు మరెవరో కాదు... పన్నెండు గంటల క్రితం తన మెడలో శాస్త్రోక్తంగా తాళికట్టిన తన భర్త వినయ్.

శోభనం గదిలో అంత సుందరమైన వాతావరణంలో తన భర్త తనకు దగ్గరగా వస్తే- పులకరింత కలగాల్సిందిపోయి భయం కలుగుతోంది ఏమిటి? ఏమో..ఎందుకో..ఎందుకో తెలియదు. తనకి మాత్రం భయంగానే ఉంది.

భయం, భయంగా అనిపిస్తోంది! భయమెందుకు?

వినయ్ ఆమె భుజం మీద చేతిని అలాగే ఉంచి ముందుకు నడిపిస్తూ అన్నాడు. ''పాలగ్లాసు మరీ బరువుగా అనిపిస్తోందేమో - నేను అందుకోనా డియర్''

అతడి చతురోక్తి విని ఆనందించే స్థితిలో లేదు రేవతి.

వినయ్ ఆమెను నడిపిం

చుకెళ్లి - మల్లెల మంచంమీద కూర్చోబెట్టాడు. ఆమె పక్కనే తనూ కూర్చుని ఆమె ముఖంలోకి తదేకంగా చూస్తూ అడిగాడు. ''ఈ శోభనపు మంచం అలంకరణ చాలా బాగుంది కదూ?''

ఆమె నోరు తెరవలేనట్టు నిలువుగానే తలాడించింది.

''నేను వద్దు మొర్రో అంటున్నా వినిపించుకోకుండా నా ఫ్రెండ్స్ బలవంతంగా ఇలా అలంకరించేశారు. ఈ పని చేసినందుకు 'ప్రార్టీ' పేరుతో వెయ్యి రూపాయలు కొట్టేశార్లే'' అంటూనే వినయ్ నవ్వే



శాడు.

నిజానికి అతడి మాటలకు ఆమె కూడా జతకలిపి చిన్నగానైనా నవ్వాలిగానీ ఆమెకు నవ్వు రావడం లేదు.

'ఏం జరగబోతోంది..మరికొద్దిసేపటి తర్వాత ఏం జరగబోతోంది...' ఆమె మనసు అడుగుతోంది!

వినయ్ ఆమెను మాటల్లోకి దించే ప్రయత్నం చేయబోయినా ఆమె మాత్రం చాలా ముభావంగానే సమాధానాలు చెప్పసాగింది.

అతడు చాలాసేపు అవీ ఇవీ మాట్లాడాక ఆమె బిడియపడుతుందనుకున్నాడు- ఇంకా!

ఆ బిడియం దూరం చేసే మార్గం ఒక్కటే వుందని తలచాడు.

''లైట్ ఆర్పనా?''

వద్దంటే బాగుండదేమోనన్నట్టు ఆమె నిలువుగానే తలాడించింది.

ఫలితంగా చీకటి కమ్ముకుంది ఆ గదిలో!

## అలా మళ్లీ చేయను

**ఈ మధ్య చెన్నయ్‌లో 'శివాజీ' చిత్రం 200 రోజుల పండగ జరిగింది. తమిళనాడు సిఎం కరుణానిధి హాజరైన ఈ కార్యక్రమానికి ఆ చిత్ర కథానాయిక శ్రియ మరీ ఎక్స్‌పోజింగ్ టైప్ దుస్తులు ధరించి రావడం అనేక విమర్శలకు గురైంది. దీంతో శ్రియ కూడా బుద్ధి తెచ్చుకున్నట్టు- 'సినిమా ఫంక్షన్ కాబట్టి కాస్త గ్లామరస్‌గా వుండాలని అలా వచ్చానే గానీ ఇలా ఇన్ని విమర్శలు ఎదురవుతాయనుకోలేదు. ఇకపై ఇలాంటి తప్పులు చేయను' అంటూ తాజాగా సెలవిచ్చింది. తప్పు తెలుసుకుంటే మంచిదే!**

సరిగ్గా పది నిముషాల తర్వాత ఆ మసక వెలుతురులో ఆమె గొంతు గొణిగినట్టుగానయినా స్పష్టంగానే వినిపించింది. ''నాకిష్టంలేదు..నాకసహ్యం''

అది మసక చీకటి కాబట్టి ఆమె - అతడి ముఖంలోని భావాలను స్పష్టంగా చూడలేకపోయింది గానీ చూసివుంటే తప్పకుండా మొదట ఇబ్బంది పడి వుండేది.

ఆవేశపడుతున్న భర్త అనురాగపు పొంగుమీద చప్పున నీళ్లు చిలకరిస్తే - ఆ క్షణం భర్త బాధ జాలిగొలిపేదిలాగానే ఉంటుంది. అదీ కొత్త దంపతుల విషయంలో!

ఆ గదిలో లైట్ వెలిగింది.

వినయ్ రేవతికేసి ఆశ్చర్యంగా చూశాడు.

ఆమె గబుక్కున తల దించుకుంది.

కాసేపు చూసిన అతను ఏమనుకున్నాడో ఏమో ''సర్లే పడుకో'' అంటూ లైటార్పేసి అటుపక్కకు తిరిగి పడుకున్నాడు.

'అసహ్యం' అనే మాట ఒక్క రోజుతో సరిపెడుతుందా? లేక కంటిన్యూ చేస్తుందా?, అనుకున్నాడు వినయ్.

కానీ ఒక్క రోజు కాదు ప్రతిరోజూ అదే మాటతో నెలరోజులపాటు అతడి సహనానికి పరీక్ష పెట్టడంతో అతడు విసిగిపోయాడు.

★ ★ ★

వినయ్ ఓ స్టార్ హోటల్‌లో జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్నాడు. నెలకు పాతికవేల రూపాయల జీతం. హోటల్‌వాళ్లే ఇల్లు, కారు అరెంజ్ చేశారు.

జీవితంలో అన్ని విధాలా స్థిరపడిన వినయ్ - అందమైన భార్యకోసం కలలుకంటూ ఆ ప్రయత్నంలో చాలా పెళ్లిచూపులకెళ్లాడు. ఇంచుమించు 'శత పెళ్లి చూపులోత్సవం' జరుపుకోబోతున్న తరుణంలో ఆఖరు ప్రయత్నంగా నెల్లూరుకు తీసుకువెళ్లాడు పెళ్లిళ్ల పేరయ్య.

రేవతిని చూడడం జరిగింది. తన జీవిత ధ్యేయం నెరవేరినట్టనిపించింది. తన కలల రాణి కనిపించింది.

రేవతి తనకు నచ్చినట్టు పెళ్లి చేసుకోవడానికి ఎలాంటి అభ్యంతరమూ లేనట్టు అతడు వెంటనే ఒప్పేసుకున్నాడు.

అసలీ జన్మకు పెళ్లి జరుగుతుందో లేదోనని బెంగ పెట్టుకుని వున్న అతడి తల్లిదండ్రులు రిలాక్స్‌డ్‌గా ఫీలయ్యారు. మనసులోనే దేవుళ్లకి మొక్కుకున్నారు.

'పెళ్లి నిర్విఘ్నంగా జరిగితే నిలువు దోపిడీ ఇచ్చుకుంటామనీ'

ఏ దేవతలు కరుణించారో వినయ్, రేవతిల పెళ్లి అట్టహాసంగా జరిగిపోయింది.

అన్నీ అనుకున్నట్టే జరిగితే ఇక అనుకోవలసిందేమిటి?

శోభనం రోజే రేవతి ప్రవర్తన అతడికో పెద్ద షాక్.

అసలిలాంటి అమ్మాయిలుంటారా? ఉంటారేమో? 'ఉంటారని' రెండు రోజుల తర్వాత ఏదో వారపత్రిక తిరగేస్తుంటే తెలిసింది...

ఫ్రిజిడిటీ.

స్త్రీ పురుషుల కలయిక అంటే ఏదో తెలియని భయం- లేదా తెలియనితనంతో పెంచుకున్న అదో రకమైన అసహ్యం.

అన్నీ తేటతెల్లంగా తెలిసిపోతున్న ఈ రోజుల్లో కూడా రేవతిలాంటి అమ్మాయి ఉండటాన్ని అతను జీర్ణించుకోలేకపోతున్నాడు. ఇంత ఇన్నోసెంట్‌గా ఎలా పెరిగింది? ప్రకృతి కూడా ఆమెకు పాఠాలు చెప్పలేదా? చెప్పలేదు కాదు - ఈమె పట్టించుకోలేదు. అందువల్లే ఆమె గత నెల రోజులుగా 'అసహ్యం' అనే

మాటతో తనను ప్రత్యక్ష నరకం అనుభవించేలా చేస్తోంది.

రేవతి..చాలా...చాలా అందగత్తె. అంత అందమైన భార్యను అతి దగ్గరగా ఉంచుకుని కనీసం ముట్టుకోలేక పోవడం ఏమీ చేయలేకపోవడం ప్రత్యక్ష నరకంకాక మరేమిటి?

పెళ్లి చూపులప్పుడు రేవతి నాన్న చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి వినయ్‌కి- ''మగపిల్లలున్న కాలేజీలో చేరనంది బాబూ! అందుకని డికెడబ్ల్యు కాలేజీ ఉంది మాకు. అది కేవలం ఆడపిల్లలకోసమే.. బయట నుండి మగ పిల్లలు తొంగిచూసే అవకాశం కూడా లేదు.. అదీగాక ఎదురుగానే పోలీసు గ్రౌండు. ఆ పక్కనే పోలీసాఫీసు. అందుకని అల్లరి చేయడానికి మగపిల్లలకి అస్సలు అవకాశం లేదు. నేనే ఉదయం ఆఫీసుకెళుతూ స్కూటర్‌మీద దిగబెడతాను. ఆఫీసు నుండి వస్తూ తీసుకొస్తాను''

మగపిల్లలతో అస్సలు మాట్లాడినట్టు లేదు. వినయ్ దీర్ఘంగా నిట్టూర్చాడు.. ఏం చెయ్యాలి? ఈ సమస్యకి తేలికయిన పరిష్కారం ఏమిటి?

బలవంతపెట్టో, బాధపెట్టో ఆమెను లొంగదీసుకోవడం అతడికి సుతరామూ ఇష్టంలేదు.

ఎందుకంటే- పెళ్లి అన్నది కేవలం ఆడా మగా శారీరక కలయిక కోసమే కాదు పెళ్లికి పరమార్థం ఒకరికొకరు జీవితాంతం తోడూ నీడగా- స్నేహంగా కలిసి బ్రతకటం.. బ్రతుకుని పంచుకోవటం.. పండించుకోవటం..

ఆ విచక్షణ తెలిసిన వినయ్ ఆమెను ఏమీ అనలేకపోయేవాడు- కానీ ఎన్నాళ్లిలా? మనసులో ఆ బాధ అలా రోజు రోజుకూ పెరిగిపోయేది.

ఏం చెయ్యాలి? రేవతిని ఎలా మార్చుకోవాలి?

ఏ సైకియాట్రిస్ట్ దగ్గరికో తీసుకెళ్ళొచ్చు ఎవరి దగ్గరికో ఎందుకు? డాక్టర్ శేషారత్నం భర్త ఉదయ్‌కుమార్ ఉన్నారుగా. వాళ్లయితే తనకూ బాగా పరిచయం...తనంటే అభిమానంగా ఉంటారు..వాళ్ల దగ్గరికి పేషెంట్‌గా కాక ఫ్యామిలీ ఫ్రెండ్సంటూ పరిచయం చేస్తూ తీసుకెళితేనో. పరిపరివిధాల ఆలోచించాడు వినయ్.

సైకియాట్రిక్ ట్రీట్‌మెంట్‌కి ఇలాంటి వాళ్లు మామూలు మనుషులవుతారని ఉదయ్‌కుమార్ చాలాసార్లు తనతో అని ఉన్నారు. ఇప్పుడు గుర్తుకొస్తోంది తనకు!

కానీ పెళ్లయి నెలరోజులు కూడా గడవకముందే ఆమెను డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లడం- ఎందుకనో తనకే బాగా లేదనిపించింది వినయ్‌కి.

'సరే- కొద్ది రోజులు చూద్దాం' అనుకుని స్థిమిత పడ్డాడు.

అలా మరో నెల గడిచి వుంటే మాత్రం అతడు తప్పకుండా ఆమెను సైకియాట్రిస్ట్ దగ్గరకు తీసుకెళ్ళి ఉండేవాడే.

అయితే అంతలోనే వాళ్ల కథ అనుకోని మలుపు తిరిగింది వీళ్ళ కాపురం కుదుటపడటం కోసమేనన్నట్లు!

ఒకరోజు వినయ్ హోటల్ ఉన్నప్పుడే కంపెనీ డైరెక్టర్ హజరత్‌బాబుగారు- అతడిని తనతోపాటు షాపింగ్‌కి పిలిచాడు. వినయ్‌కి వెళ్లక తప్పలేదు.

షాపింగ్‌లో డైరెక్టర్ ఒక పెర్‌ఫ్యూమ్ బాటిల్ తీసుకుని, కాసింత వినయ్‌మీద స్ప్రేచేసి ''ఎలా వుందోయ్?'' అనడిగాడు.

''అబ్బ.. చాలా బాగుంది సార్. స్మెల్ లవ్‌లీగా ఉంది'' అన్నాడు వినయ్.

''అయితే నీకూ ఒకటి తీసుకుంటాను'' అంటూ ఓ బాటిల్ వినయ్ కోసం తీసుకున్నాడు.

షాపింగ్ నుంచి తిన్నగా ఇంటికొచ్చేశాడు వినయ్.

కాలింగ్ బెల్ నొక్కాక తలుపు తీస్తున్న రేవతి పూర్తిగా తలుపులు తీశాక ముక్కుపుటాలు ఎగరేస్తూ- తనకేసి అదోలా చూడడం వినయ్ గమనించాడు.

ఆ చూపుల్లో ఏదో వెతుకులాట! వినయ్ కళ్లెగరేస్తూ అడిగాడు ''రేవతీ! ఏంటలా చూస్తున్నావ్?''

ఆమె మొదట తటపటాయించినా మంచినీళ్లందించి బిస్కట్ల ప్లేటు చేతికిచ్చాక అడిగింది. ''ఏదో..ఏదో.. పెర్‌ఫ్యూమ్ వాసన లాగుంది?''

''ఓహో..అదా..'' అని చెప్పబోయి ఆగిపోయాడు. సరిగ్గా ఆ క్షణమే అతడు ఆమె కళ్లల్లో లీలగా కదులాడుతున్న అనుమానపు పొరని గ్రహించాడు.

అతడిలో చిన్న చిలిపి కోరిక. ఆమెను గిలిగింతలు పెట్టాలన్న ఆరాటం! ''ఇదా..ఇది నా స్టెనో మార్గరెట్. నాకు మొన్న క్రిస్మస్‌కి వాళ్ళింటికి వెళ్లలేదని- పెర్‌ఫ్యూమ్ బాటిల్ ప్రజంట్ చేస్తూ స్మెల్ చూడమంటూ నామీద స్ప్రే చేసిందిలే'' ఒక మాటకొకటి సంబంధం లేకుండా- గబగబా ఏదో అనేసి- రెండు బిస్కట్లు ఒకేసారి నోటిలో కుక్కుకుని కోటుజేబులోంచి పెర్‌ఫ్యూమ్ బాటిల్ తీసి ఆమెకు చూపించాక ముందుకు నడిచాడు.

ఎప్పుడూ తనని అనుసరించి బెడ్‌రూమ్‌లోకి వచ్చే రేవతి ఎందువల్లో తలుపు దగ్గరే నిలబడిపోవడం అతడు వెనుదిరిగి చూడకుండానే గ్రహించాడు.

'కొంపదీసి- రేవతి తనను అనుమానిస్తోందా?'

భార్యకు అనుమానం కలిగితే ఏమవుతుంది? అందరి విషయంలో ఏమోగానీ, అరుదయిన కేరెక్టర్ గల రేవతి ఎలా స్పందిస్తుంది!

అతడికి ఆ విషయాన్ని అంతటితో కట్ చేయాలనిపించలేదు.

ఏ భార్య కూడా తన భర్త తన గుప్పెట్లో నుండి జారిపోతున్నాడని తెలిస్తే భరించలేదు. తప్పు భర్తదే అయితే బాధ పడుతుంది. లోపం తనలోనే ఉంటే సరిదిద్దుకోవడానికి ప్రయత్నిస్తుంది.

మొదటిసారిగా రేవతికి ఆ ఆలోచన కలిగింది.


ఆ రాత్రి భోజనాల సమయంలో ఫోన్ మోగింది. వినయ్ హడావుడిగా ఫోన్ దగ్గరికెళ్లి రిసీవర్ చేతిలోకి తీసుకుని ''హలో'' అన్నాడు నోట్లోని ముద్దని గబగబ మింగి.

రేవతి డైనింగ్ టేబుల్ ముందు కూర్చుని అతడినే చూస్తోంది.

వినయ్ నవ్వుతున్నాడు. అతని కళ్లల్లో ఉన్నట్టుండి చమక్కుమంటూ అదో రకమయిన మెరుపు కదలాడింది. కొంచెం గొంతు తగ్గించి, నసిగినట్టుగా సిగ్గుగా ఏదో చెపుతున్నాడు. చివర్లో

## బికినీ భామ

**ఐశ్వర్యారాయ్, బిపాషా బసు లాంటి బాలీవుడ్ తారలే బికినీలో తెరపై దర్శనమిచ్చి సంచలనం సృష్టించారు. అందుకనే కరీనా కపూర్ కూడా ఇలాంటి గెటప్‌లో నటించడానికి రెడీ అయిందిట. నిర్మాణంలో ఉన్న ఓ హిందీ చిత్రంలో కరీనా ఇలాంటి బికినీ గెటప్‌లో కనిపించబోతోంది. ఈ సినిమాకి అదో అట్రాక్షన్ అవుతుందన్నమాట.**



''అంతకంటే భాగ్యమా!'' అన్నాడు.

'ఇంతకీ వినయ్ ఎవరితో మాట్లాడింది?' రేవతికి ప్రశ్న! అతడు డైనింగ్ టేబుల్ దగ్గరకొచ్చేక ఆమె యధాలాపంగా అడిగినట్టే ప్రశ్నించింది.

''ఫోన్ చేసింది ఎవరూ?''

''మార్గరెట్...''

''ఈ టైమ్‌లో ఏంటట? ఏదన్నా ప్రాబ్లమా?''

''అబ్బే- ఏంలేదు. ఇంట్లో ఎవ్వరూ లేరట. కాస్త పొద్దుపోయేవరకూ తోడు ఉండేందుకు పిలిచింది''

''తోడా? మార్గరెట్‌కా? మీరేమన్నారు?''

''భోంచేసి బయలుదేరుతానన్నాను'' అతడు చాలా సాధారణమైన విషయమే అన్నట్టుగా చెప్పాడు. ''ఆ మజ్జిగ పులుసు ఇలా అందుకో.. కాసింత బంగాళాదుంపల వేపుడు వెయ్యి రేవతీ.. నేను భోంచేసి వెళతాను..''

రేవతి మౌనంగా అతడడిగినవి వడ్డించింది.

''నువ్వు ఆల్రెడీ వండేశావని తినడమే- లేకపోతే మార్గరెట్ ఇంట్లోనే భోంచేసి ఉండేవాడిని...''

ఆమెకు ఉక్రోషంగా ఉంది.. ఏడుపు రాబోయింది.. అతికష్టంమీద అణచుకుని- గటగట మంచి నీళ్లు తాగింది.

విడి రోజుల్లో అయితే కొసరి కొసరి వడ్డించేవాడు వినయ్ తనకి. ఈరోజు తను తింటున్నదో లేదో కూడా గమనించకుండా- సుష్టుగా భోంచేసి, నీట్‌గా డ్రెస్ చేసుకుని పెర్‌ఫ్యూమ్ కూడా చల్లుకుని- మాటవరసకయినా తనతో చెప్పకుండా ఉరుకులు పరుగులతో కారులో వెళ్లిపోయాడు.

రేవతి ఒంటరిగా మిగిలింది.

అభద్రతా భావం కలిగింది. అది కసిగా మారింది. అంతలోనే గిల్టీ ఫీలింగ్ ఆ కసిని డామినేట్ చేసింది.

మనసులో అంతర్మథనం మొదలయింది.

తప్పు వినయ్‌దా? తనదా? తనదేనా?

అర్ధరాత్రి దాటాక వినయ్ ఇంటికి చేరుకున్నాడు.

అప్పటివరకూ హాల్లోని సోఫాలో కూర్చుని తన కోసమే ఎదురుచూస్తున్నట్టున్న రేవతిని చూసి ఆశ్చర్యంగా అడిగాడు వినయ్ ''అరే! ఇంకా నిద్రపోలేదా?''

అతడి ప్రశ్నకు జవాబు చెప్పకుండానే ఆమె విసవిసా నడుచుకుంటూ బెడ్‌రూమ్‌లోకి వెళ్ళిపోయింది.

వినయ్ డ్రెస్ మార్చుకుని వచ్చాడు. ''బాగా నిద్ర పట్టాలంటే బాగా అలసిపోవాలి కదా'' అంటూ బెడ్ మీద చేరి, ఆమె భుజం మీద చెయ్యి వేయబోయాడు.

ఆమె చప్పున అతడి చెయ్యి విసిరికొట్టి చెప్పింది.

''నన్ను తాక్కండి''

''పాత పాటేనా'' ఆమె మరింతగా ముడుకుని పడుకుంది.

''ఓహో- నీకు కోపం వచ్చినట్టుంది. అయినా నువ్వలా కోప్పడ్డం ఏమీ బాగా లేదోయ్''

''ఏం.. ఎందుకని?''

''నీకు అసహ్యంగా అనిపించే ప్రతిదీ నాకూ అసహ్యంగా అనిపించాలని రూలేం లేదు. చాలా సహజాతి సహజమైన చర్య నీకు అసహ్యంగా అనిపిస్తోంది. నాకు ఆ అసహ్యంలోనే అపురూపమయిన ఆనందం లభిస్తుంది. అందుకే నీ దగ్గర దొరకనిది..'' అతను మాటని పూర్తి చెయ్యలేదు.

కాసేపటికి రేవతి ఏడుస్తున్నట్లు శబ్దం వినిపించింది.

అతడు లేచి మంచినీళ్లు తాగి పడుకున్నాడు.

వినయ్ మెల్లగా నిద్రలోకి జారుకున్నాడు.

గడియారం నిశ్శబ్దంగా కదులుతోంది.

బ్రహ్మ ముహూర్తం దగ్గరపడుతోంది.

తన మీద రేవతి చెయ్యి అల్లరిగా కదలడం వినయ్ గమనించి- నిద్రలోనే కదిలినట్లు- విదిలించాడు.

ఊహూ.. అయినా ఆమె తన ప్రయత్నం మానలేదు.

మరోసారి మెల్లగా తన చేతిని అతడి ఒంటి మీద తమకంగా కదలించసాగింది.

దాంతో నిద్రలో నుండి ఉలిక్కిపడినట్టులేచి ''రేవతీ! ఏమైంది.. నీకు? ఎందుకు నన్ను డిస్టర్బ్ చేస్తున్నావ్? ఇలాంటి సమయంలో నేను మూడ్‌లోకి వెళ్తే కంట్రోల్ చేసుకోలేను..ప్లీజ్..నన్ను రెచ్చగొట్టకు'' అన్నాడు వినయ్- సీరియస్‌గా ముఖంపెట్టి.

అయితే అతడూహించినట్టు ఆమె భయపడలేదు. చిలిపిగా నవ్వుతూ ''రెచ్చగొడితే- ఆఁ.. ఏంచేస్తారేంటి?'' అంది.

''నువ్వు 'అసహ్యం' అంటూ ఉండే పని బలవంతంగానయినా చేసేస్తాను''

''ఏదీ చెయ్యండి చూద్దాం.. నెలరోజులు బెల్లంకొట్టిన రాయిలా ఉన్నారుగానీ..''

ఆమె మాట పూర్తికాకముందే- అతడికి పరిస్థితి అర్థమైపోయి- రేవతిని తన మీదకు లాక్కున్నాడు ఆబగా!

ఆమె కిలకిల నవ్వింది. అతడికి చక్కిలిగింతలు పెట్టింది.

స్వర్గంలో చాలాసేపు విహరించి ఈ లోకంలోకి వచ్చాక- ఆమె కాస్త సిగ్గు పడుతూనే అంది ''ఈ అనుభవంలో ఇంత సుఖం వుంటుందని...'' పూర్తిచేయకనే వినయ్ వక్షస్థలం మీద ముఖం దాచుకుంది సిగ్గుగా!

''ఇప్పటికయినా తెలుసుకున్నావ్.. నా జన్మ ధన్యమైంది''

''మీది కాదు- నాది''

''మనిద్దరిదీ కాదు.. మార్గరెట్‌ది..''

ఆ సమయంలో మార్గరెట్ ప్రస్తావన రావడంతో ఆమె ముఖం ముడుచుకుపోయింది, ముభావంగా మారింది!


అది గమనించిన వినయ్ చెప్పాడు. ''మార్గరెట్‌ని చూస్తే నువ్విలా ముఖం ముడుచుకోవు..తెలుసా?''

''ఏం..ఎందుకని?''

''మార్గరెట్‌కి యాభై ఎనిమిదేళ్లు కాబట్టి''

రేవతి ''అమ్మదొంగా'' అంటూ అతన్ని మరొకసారి రెచ్చగొట్టింది.

☆



## మరి ఇదేంటబ్బా?

**హీరోయిన్ అమీషా పటేల్-దర్శకుడు విక్రమ్ భట్‌ల ప్రేమాయణం గురించి చాలా కాలంగా బాలీవుడ్‌లో జోరుగా వినిపిస్తోంది. కానీ ఇద్దరూ ఈ విషయమై ఎలాంటి కామెంట్లూ చేయడం లేదు. అదలా వుంచితే- ఈమధ్య అమీషాకి జ్వరం గట్రా వచ్చి ఒంట్లో బాగోక ఆమె ఒక్కతే లోన్లీగా వుండి తెగ ఇబ్బందిపాలైందిట. ఆ సంగతి తెలుసుకున్న విక్రమ్ భట్ లండన్‌లోని తన కార్యక్రమాల్ని రద్దుచేసుకుని హుటాహుటిన ముంబాయి వచ్చేసి అమీషా చెంత వుండి సపర్యలు చేసి సేదతీర్చాట్ట. మరి 'దోస్త్' అంటే అలా వుండాలి కదా!**